# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 17 మార్చి 2026 | ■ 8 పేజీలు


### ఉట్నూర్ ఏఎస్పీని సత్కరించిన

## బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్



**ఉట్నూర్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ ఎఎస్పీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఐపిఎస్ అధికారి రిత్వీక్ సాయిని అయన కార్యాలయంలో బిఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిత్వీక్ సాయి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఉట్నూర్ మండల ప్రజలకు పోలీసు శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండి మంచి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబా శ్యామ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ అస్తమయం



గోవింద్ నాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భోజ్జు పటేల్ (ఫైల్ ఫోటో)

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

ఖానాపూర్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత అజ్మీర గోవింద నాయక్ సోమవారం తన స్వగృహం దండేపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో అనారోగ్యం తో తుది శ్వాస విడిచారు. వృత్తి రీత్యా నాయవాది అయిన అయన 1985సంవత్స కాలంలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. 1985లో ఇండిపెండెంట్‌గా ఖానాపూర్ శాసనసభ్యులుగా గెలిచి 1989 వరకు ఎమ్మెల్యే గా కొనసాగారు. ఆ తరువాత టిడిపి లో చేరిన ఆయన ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచారు. 1994 నుండి 99 వరకు పని చేసారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో టిఆర్ఎస్ లో చేరి 2004 లో ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యే గా పోటి చేసి గెలుపొందారు. మూడు సార్లు ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన గోవింద్ నాయక్ ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకొన్నారు. ఆయన ఆయన ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నేతగానే కొనసాగుతున్నారు. ఆయన మృతి పట్ల ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి జాన్సన్ నాయక్, ఖానాపూర్ నియోజకవర్గ పలు పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు

**గొప్ప నాయకుడిని కోల్పోయాం ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్**

మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ మృతి పట్ల ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. జిల్లా గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. మాజీ శాసన సభ్యులు అజ్మీరా గోవింద్ నాయక్ రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన మృతి ఖానాపూర్ నియోజకవర్గంనికి తీరని లోటని, ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అంత్యక్రియల్లో అసెంబ్లీ సమావేశాల కారణంగా తాను పాల్గొనలేక పోతున్నానని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అంతిమ సంస్కారంలో పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు.

సన్మానించిన ఎమ్మెల్యే భోజ్జు పటేల్ (ఫైల్ ఫోటో)





మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ (ఫైల్ ఫోటో)




## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సాత్నాల మండలంలోని సైద్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరాన్నీ, మేడిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులలో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

### దేశాభివృద్ధికి జనగణన

## అత్యంత కీలకం

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష**

దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. భారత జనాభా గణన - 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.





### విద్యార్థులకు నాణ్యమైన

## విద్య బోధన అందించాలి

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.



# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సాత్నాల మండలంలోని సైద్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరాన్నీ, మేడిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులలో అందిస్తున్న వైద్య సేవలపై రోగులను, వైద్యులను వివరాలు కలెక్టర్ ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ డాక్టర్లు, కంటి వైద్యులు, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్లు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులు సూచించిన సలహాలు పాటించాలని, అవసరమైన వారిని మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలిస్తామని తెలిపారు. గర్భిణీలు తప్పనిసరిగా ఐదవ నెలలో టిఫా స్కాన్ చేయించుకోవాలని సూచించారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువత కోసం మే 20వ తేదీన జిల్లా స్థాయిలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దాదాపు 5,000 నుండి 7,000 వరకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభంలో జీతాలు తక్కువగా ఉన్నప్పటికీ, కష్టపడి పని చేస్తే భవిష్యత్తులో మంచి వేతనాలు లభిస్తాయని యువతకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అనంతరం మేడిగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరాన్నీ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మేడిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉమ-మహేష్ దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై ఇంటిని ప్రారంభించారు. మండలంలో మంజూరైన 33 ఇళ్లలో ఇప్పటికే 23 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, తహసీల్దార్ రామారావు, ఇంచార్జి ఎంపీడీవో గంగాధర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ప్రతినిధులు శివ ప్రసాద్, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం - అందరి బాధ్యత



**రహదారి భద్రతపై రాజీ లేదు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా - రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు.**
**అధికారులకు కలెక్టర్ ఆదేశం - ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం.. ప్రమాదాల అరికట్టడమే లక్ష్యం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - ఆదిలాబాద్‌లో 'బ్లాక్ స్పాట్స్' పై నజర్ రోడ్డు భద్రతపై కలెక్టరేట్‌లో హైలెవల్ మీటింగ్**

**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత, సంబంధిత అంశాలపై ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని, ప్రమాదాల నివారణకు రవాణా, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 118 మంది పై 86 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, డిపిఓ రమేష్, వైద్యోరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ హిమాశ్రీ, పోలీస్, రవాణా, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను
# పరిష్కరించాలి

**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలన్నారు. అర్జీల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, శాఖల వారీగా వాటిని సునిశితంగా సమీక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. ఈ వారం జరిగిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు, భూభారతి తదితర సమస్యలపైనే ప్రజల నుంచి ఎక్కువగా దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 85 వినతులు అందాయని పేర్కొన్నారు. ఆయా అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాత ఇంటి గోడ
# కూలి ఒకరు మృతి

**బెజ్జూర్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ సర్ సిల్క్ కాలనీ, వార్డ్ నం.16లో విషాద ఘటన చోటుచేసుకుంది. రమేష్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం పాత ఇంటిని కూల్చే పనులు జరుగుతున్న సమయంలో సోమవారం ప్రమాదం జరిగింది. ఈ కూల్చివేత పనుల్లో పాల్గొంటున్న టిప్పర్ లైన్‌కు చెందిన లక్ష్మణ్ అనే కార్మికుడి పై గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే లక్ష్మణ్ మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో కాలనీలో విషాద వాతావరణం నెలకొంది. ఘటన పై స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# అక్రమ ఇసుక దందా చేస్తే చర్యలు తప్పవు

**ముథోల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

అక్రమ ఇసుక రవాణా, నిల్వల దారుపై చట్టపరమైన చర్యలు తప్పవని నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్పీ జానకి షర్మిల మార్గదర్శకత్వంలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై పోలీసులు కట్టు దిట్టమైన చర్యలు కొనసాగిస్తురని తెలిపారు. బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు, ఒక ఐచర్ వాహనం, ఒక జేసీబీ ఒక టూ వీలర్ ను పోలీసులు పట్టుకున్నరన్నరు.ధర్మాబాద్ ప్రాంతం నుంచి బాసర-నిజామాబాద్ వైపు ఈ అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఘటనలో మొత్తం 9 మందిని అరెస్ట్ కాగా.. అందులో 5 గురిని రిమాండ్‌కు తరలిస్తున్నట్టు పేర్కొన్నారు. మిగిలిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతయాన్నారు.



పట్టుబడిన ఇసుక విలువ సుమారు రూ.1,01,400గా ఉంటుందన్నారు. ప్రాథమిక విచారణలో ఇసుక సరఫరా నిర్వహిస్తున్న వ్యక్తి ధర్మాబాద్ ప్రాంతానికి చెందిన షేక్ రౌఫ్ గా గుర్తించామన్నారు. ఇతనిపై గతం లో పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా కేసు,అటెంప్ట్ మర్డర్ లాంటి ఇతర కేసులు సైతం ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కి సహకరించిన ప్రతి ఒక్క పోలీస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో సీఐ కిరణ్ పోలీసులు ఉన్నారు.

# పలు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్

**ఉట్నూర్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

పలు దొంగతనాలకు పాల్పడిన దొంగ హైదరాబాద్ నుంచి వస్తున్నాడని పక్కా సమాచారంతో ఉట్నూర్ బస్టాండ్ లో ఆ దొంగను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఉట్నూర్ ఎస్సై విజయ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. అందారే సిద్ధేశ్వర నేరస్థుడు గతంలో బాధితురాలు. ఈనెల 16న అందారే వనిత ఆమె దగ్గర నుంచి ఆటోలో వెళ్తుండగా.. రూ.60వేలు లాక్కొని పారిపోయాడు. అలాగే 2025లో అక్టోబర్ నెలలో ఎవ్వరూ లేని సమయం చూసి బాధితురాలు వేల్పుల రాజమణి అను ఆమె ఇంట్లో చొరబడి 23 వేల రూపాయలు కాజేశాడు. అదే సంవత్సరంలో అక్టోబర్ నెలలో ప్రమోద్ ఇంట్లో 29 వేల రూపాయలు కాజేశాడు. అలాగే 2023లో మరికొందరి ఇంట్లో డబ్బు కాజేసినట్టు ఎస్సై విజయ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఉట్నూర్ బస్టాండ్ కి వస్తున్నాడనే సమాచారం మేరకు కానిస్టేబుల్ నరేష్ తో కలసి పట్టుకున్నామని ఆయన తెలిపారు.





# అదిలాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దావత్-ఏ-ఇఫ్తార్







**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక ౨చీ+ూ గార్డెన్ లో 'దావత్-ఏ-ఇఫ్తార్, విందు' కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండ్లను ఒకరికొకరు తినిపించున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్ ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయడం ఒక మంచి పరిణామమని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అదిలాబాద్ నియోజకవర్గంలో 1500 కిట్లు, బోథ్ నియోజకవర్గంలో 750 కిట్లు పేదలకు పంపిణీ చేస్తున్నామని, అలాగే అన్ని మసీదు కమిటీలకు రంజాన్ పండుగ జరుపుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను వివరిస్తూ, బంగారిగూడలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. అనంతరం పలువురికి గిఫ్ట్ ప్యాకెట్ కిట్ లను కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ ఇఫ్తార్ విందులో మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీమ్, ప్రజాప్రతినిధులు, మైనారిటీ సోదరులు, మత పెద్దలు, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి





## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

**నిర్మల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్‌లను అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడతాయని వివరించారు. జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఆలయంలో దుండగుల బీభత్సం

**ఆసిఫాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ పట్టణం గాంధీ చెక్ లోని అంకమరాజు సమాధి. హనుమాన్ మందిరంలో దుండగులు బీభత్సం సృష్టించారు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని ప్రధాన ద్వారం తాళం. గోడ తలుపులు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. ఆపై ఆలయం లోపల మద్యం సేవించి బీర్ సీసాలతో పాటు ఆలయంలోని సామాగ్రి ధ్వంసం చేసి. లోపల చెప్పులు వదిలేసి అంతా చిందరవందర గా చేసి ఉంచారు. ఉదయం గమనించి స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుండగులను పట్టుకొని కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు. అయితే మద్యం మత్తులో ఆలయానికి దొంగతనానికి వచ్చి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# 74 గంజాయి మొక్కలు స్వాధీనం

**గంజాయిపై ఉక్కు పాదం**
**ఇద్దరు నిందితులు అరెస్టు, రిమాండ్.**
**బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**
**జొన్న పంటలో అంతర పంటగా గంజాయి సాగు.**
**గంజాయి పండిస్తున్న వారిపై ప్రభుత్వ పథకాలు కట్**



**బోథ్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
విశ్వసనీయ సమాచారం మేరకు జొన్న పంటలో అంతర పంటగా సాగు చేస్తున్న 74 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు.
సోనాల మండలం కేంద్రం నందు నిందితుడు కనక మారుతి రెండు మొక్కలతో ఉండగా బోత్ పోలీస్ సిబ్బంది పట్టుకుని విచారించడం జరిగిందని, విచారణలో కాంబ్లె ముకుందరావు వద్ద కొనుగోలు చేసినట్టు తెలిపాడం జరిగింది. ఈ సమాచారంతో ఆదివారం బోత్ మండలం చింతల్ బోరి గ్రామం నందు గల నిందితుడు కాంబ్లే ముకుందరావు 1.2 ఎకరాలలో ఉన్న పంట చేన్లో తనిఖీ చేయగా జొన్న పంటనందు అంతర పండగ గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి సాగు, సేవించడం, రవాణా చేయడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగు చేసిన వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పోలీసులకు గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న తెలియజేయాలని తెలిపారు.

## వీధి కుక్క దాడిలో బాలునికి గాయాలు

**జన్నారం, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం లింగయ్యపల్లె గ్రామం లో వీధి కుక్క దాడిలో యాదగిరి గోపాల్ శిరీష దంపతుల కుమారుడు ఆదిత్య యాదవ్ అనే ఆరేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క దాడి చేయడంతో బాలుని పెదవి, చెంపపై గాయాలయ్యాయి. వెంటనే జన్నారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రి కి తరలించామని బాలుడి తల్లి తండ్రులు గోపాల్ శిరీష అన్నారు.





## ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న గ్యాస్ కష్టాలు

**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మూడో రోజు గ్యాస్ కష్టాలు కొనసాగుతున్నాయి. తిరుపల్లిలో గల గ్యాస్ ఏజెన్సీ ముందు వినియోగదారులు ఖాళీ సిలిండర్లతో బారులు తీరారు. రెండు రోజుల కిందట గ్యాస్ బుకింగ్ చేయగా సోమవారం వస్తాయని చెప్పిన నిర్వాహకులు ఈరోజు నో స్టాక్ బోర్డ్ పెట్టడంతో వినియోగదారుల ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల నుంచి గ్యాస్ కోసం తిరుగుతున్న అధికారులు ఏజెన్సీ నిర్వాహకులు ఎవరు పట్టించు కోవడంలేదని, మండుటెండలో ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు తెలిపారు. అధికారులు స్పందించి గ్యాస్ కొరత లేకుండా చూడాలని కోరుతున్నారు.

## చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి



**వాంకిడి, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని వాంకిడి సర్పంచ్ చునార్కర్ సతీష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆధర్ రిజిస్టర్ పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర అంశాలపై అంగన్వాడి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హత్యకు గురైన గిరిజనుడు

**జైనూర్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం రాంనగర్ కాలనీలో గిరిజనుడు కుర్సెంగా అర్జున్ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, రాంనగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ నూతన భవనంలో అర్జున్ మృతదేహం కనిపించిందని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. మృతుడు కుర్సెంగా అర్జున్‌కు సుమారు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగి ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల భార్యతో విడాకులు తీసుకుని ఒంటరిగా జీవిస్తున్నాడు. కట్టెలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యక్తిగత విభేదాల కారణంగా దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమికంగా అనుమానం వ్యక్తమవుతోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ రమేష్ తెలిపారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని చెప్పారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎద్దుకు జీవం పోసిన పశువైద్యాధికారి

**కుభీర్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పార్డి (కె) గ్రామంలో పశు వైద్యాధికారులు అరుదైన శస్త్ర చికిత్స చేసి ఓ ఎద్దు ప్రాణాల్ని కాపాడారు. గ్రామానికి చెందిన రైతు బందెల శంకర్‌కు చెందిన ఎద్దు నాలుగు రోజులుగా మూత్రం చుక్కలు చుక్కలుగా మాత్రమే పోస్తుంది. దీంతో దాని కడుపు తీవ్రంగా ఉబ్బిపోయింది. ఇది గమనించిన రైతు శంకర్ వెంటనే పల్సి పశువైద్యాధికారిని సంప్రదించారు. అయినప్పటికీ పరిస్థితి మెరుపడలేదు. దీంతో భైంసా పట్టణ పశు వైద్యాధికారి గుంశెట్టి విఠల్‌కు సమాచారం అందించారు. సుమారు 25 కిలోమీటర్ల దూరంలోని పార్డి



(కె) గ్రామానికి వెంటనే వచ్చిన ఆయన రెండున్నర గంటల పాటు శ్రమించి, అక్కడే శస్త్ర చికిత్స నిర్వహించారు. మూత్రనాళాల్లో ఏర్పడిన రాళ్లను తొలగించి మూత్రాన్ని బయటకు పంపించేశారు. మూత్రనాళాల్లో రాళ్లు వచ్చి మూత్రం ఆగిపోయి కడుపు ఉబ్బి అవస్థ పడుతున్న ఎద్దు ప్రాణాన్ని ఓ పశువైద్యాధికారి కాపాడారు. రెండున్నర గంటల పాటు శ్రమించి, ఆపరేషన్ చేసి మూత్రాన్ని బయటకు పంపించేశారు. సుమారు 70 వేల విలువైన ఎద్దును కాపాడిన డాక్టర్ విఠల్‌ను రైతులు అభినందించారు.

**ఉప్పు కలిపిన నీటిని మూడు పూటలా తాగించాలి...**
డాక్టర్ విఠల్ వేసవికాలంలో డీహైడ్రేషన్ కారణంగా పశువుల మూత్రనాళాల్లో రాళ్లు తయారవుతాయని డాక్టర్ విఠల్ తెలిపారు. అందుకే డీహైడ్రేషన్ కాకుండా మూడు పూటల ఉప్పు కలిపిన నీటిని తాగించాలన్నారు.

## నిర్మల్ బుద్ధ విహార్‌లో భీమ్ దీక్షలు

**నిర్మల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుద్ధ విహార్‌లో భీమ్ దీక్షలు ప్రారంభమయ్యాయి. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, మాన్యశ్రీ కాన్షిరాం చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు. 12 మంది ఉపాసకులు, 1 ఉపాసిక భీమ్ దీక్ష జ్ఞాన దీక్షలను స్వీకరించారు.



## యుద్ధాన్ని ఆపాలని సీపీఐ రాస్తారోకో



**బెల్లంపల్లి, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, అమెరికా, ఇజ్రాయిల్ లు ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బెల్లంపల్లి పట్టణ కంటచౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఇరాన్ లోని సమర సంస్థలను ఆక్రమించుకొనుటకు దుష్టప న్నాగంలో భాగంగా ఇరాన్ అన్యాయిదాలను కలిగియున్నదని సాకు చెబుతూ ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై యుద్ధానికి తెగపడిందని మండిపడ్డారు. క్షిపణులతో దాడులు చేస్తూ బాంబుల వర్షం కురిపించి అనేక సంస్థలను భవనాలను పాఠశాలలను నాశనం చేస్తూ, పౌరులు, చిన్నారి విద్యార్థుల ప్రాణాలను బలికంటూన్నారని విమర్శించారు. యుద్ధంతో తీవ్ర నష్టం కలిగిస్తూ ప్రపంచశాంతికి భంగం కలిగిస్తున్నారనీ విమర్శించారు. వెంటనే యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో సమురుకు గాని గ్యాస్కు కొరత లేదంటూ బిజెపి మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతున్నదని విమర్శించారు. సామాన్యులపై అదనపుభారాన్ని మోపుతు గ్యాస్ కొరత కారణంగా అనేక హోటల్లు మూతపడుతున్నయని వాపోయారు. హోటల్ కార్మికుల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నానీతెలిపారు. వస్తువుల ధరలు పెరిగి సామాన్యులపై అధిక భారం పడుతుందన్నారు. మోదీ అమెరికాకు నమ్మిన బంటుగా మారి 140 కోట్ల భారత పౌరుల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టుచున్నారని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ సమితి కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యురాలు పూర్ణిమ,మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ పట్టణ సహకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజ్యం, గుండా చంద్రమాణిక్యం, పట్టణ కార్యవర్గ సభ్యుడు రామచందర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పరిమళించిన మానవత్వం



**బెల్లంపల్లి, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జబ్బుపడిన ఇద్దరు చిన్నారులకు వైద్య ఖర్చులకోసం విద్యార్థులు సేకరించిన విరాళాన్ని అందజేసినా వారి మానవత్వం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. పట్టణంలోని టేకుల బస్తి కి చెందిన కళ్యాణ్ రాజ్, కృష్ణవేణి దంపతుల పిల్లలు శివ సహస్ర, మహావీర్ లు ఎస్ఎంఎ వ్యాధి బారిన పడ్డారు. ఈ వ్యాధి నయం కావడానికి వీరిద్దరికీ రూ.32 కోట్ల ఆర్థిక సహాయం అవసరం ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ చిన్నారుల వైద్యం కోసం బెల్లంపల్లి తతమండలం పెద్దబూద గ్రామానికి చెందిన విద్యార్థులు చందాలు జమ చేశారు. శివ సహస్ర మహావీర్ల ఫోటోలు ఉన్న బ్యానర్ చేత పట్టుకుని తిరుగుతూ రూ.10000 జమ చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని చిన్నారుల తల్లిదండ్రులు కళ్యాణ్ రాజ్ కృష్ణవేణి లకు అందజేశారు. ఈ చందాలు వసూలు చేసిన చిన్నారుల్లో రామ్ చరణ్,అనిల్ కుమార్, అంకిత్, అనిల్, అశ్విత్ జస్వంత్, రాకేష్, విష్ణు, సాయి చరణ్ ఉన్నారు. ఈ చిన్నారుల్లో వికసించిన మానవత్వాన్ని అందరూ ప్రశంసించారు.



## పశువులకు గాలికుంటు నిరోధిక టీకాలను వేయించాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత

**వాంకిడి, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పశువుల యజమానులు, పశువులకు ఉచితంగా గాలికుంటు నిరోధక టీకాలను వేయించాలని కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం రోజున వాంకిడి మండలం బంభార గ్రామములో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ లో భాగంగా జాతీయ వ్యాక్సినేషన్ డే కార్యక్రమానికి జిల్లా పశు వైద్యడ పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి తో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పశువులు,మనకు సంపద, ధనం వాటి ఆరోగ్యంపై ప్రతి రైతు దృష్టి సాధించాలన్నారు. వ్యవసాయానికి పశువులు ఎంత ఉపయోగపడతాయో వాటిని కాపాడుకోవడం కూడ మన అందరి బాధ్యత, అన్నారు. గ్రామంలో సుమారుగా 4000 పైబడి పశువులు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, గాలికుంటు వ్యాధి, అంటువ్యాధి లాంటిదని వాటిని నిర్మూలించడం ధ్యేయమని తెలిపారు. జిల్లాలో 100% గాలికుంటూ నిరోధికా టీకాల కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. అనంతరం వాంకిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ సంపూర్ణత అభియాన్ -2 ఓ లో భాగంగా జాతీయ టికా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్. పి వి వ్యాక్సిన్ అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో బాలికలకు గర్భాశయ క్యాన్సర్ వ్యాధులకు దూరంగా ఉండడానికి ఈ టీకా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ప్రజలు, బాలికలు, సంబందిత, అధికారులు పాల్గొన్నారు.






### సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యసాధనకు

# సమష్టిగా కృషిచేయాలి

**కుమ్రంభీం జిల్లా కలెక్టర్ కె హరిత**

**ఆసిఫాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
సంపూర్ణత అభియాన్ 2.0 పథకం కింద తిర్యాణి బ్లాక్‌లో కార్యక్ర మాల లక్ష్య సాధనకు అధికారులు సమష్టిగా కృషి చే యాలని కలెక్టర్ కె హరిత సూచించారు. సోమవారం కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్‌లో ఢిల్లీ నుంచి వచ్చిన నీతి ఆయోగ్ అధికారి అష్ణ శర్మతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ కార్యక్రమం సంపూర్ణత అభియాన్ 2.0 కింద చేపడుతున్న ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాలను అధికారులు సమన్వయంతో పూర్తి చేసే విధంగా కృషిచేయాలని తెలిపారు. హెల్త్ న్యూట్రిషియన్, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, వ్యవసాయ రంగంలో సాగునీటి వసతి, పశువులకు 100 శాతం టీకాలు అందజేత, ఆర్థిక చేయూత, నైపుణ్యతాభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టామన్నా రు. ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్ కార్యక్రమంలో భాగంగా గిరిజన, పీవీటీజీ గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులపై అవగాహన కార్యక్ర మాలు చేపట్టి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహి స్తామని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, పాఠశాల లో మౌలిక వసతుల కల్పన, అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు, తాగునీరు, బాలికలకు ప్రత్యేక మూత్ర శాలల నిర్మాణం, సామాజిక అభివృద్ధి, మారుమూల గిరిజన గ్రామాలకు రవాదారుల అనుసంధానం, ఇంట ర్నెట్ సౌకర్యం, ఇంటింటికి తాగునీరు వంటి కార్యక్ర మాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వివరిం చారు. కార్యక్రమంలో గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డీఎంహెచ్‌వో సీతారాం, డీఏవో వెంకటి, పంచాయతీ రాజ్ ఈఈ ధర్మేందర్, జిల్లా సమన్వయ కర్త బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్థవంతం గా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ తరపు న బూత్‌స్థాయి ఏజెంట్ల వివరాలను అందించాలని కలెక్టర్ కె హరిత సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఏప్రిల్ నెలలో చేపట్టిన ప్రత్యేక సమగ్రతలో భాగంగా ఓటర్ల వివరాలు సేకరించేందుకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్తారని తెలిపారు. సంబంధిత ఓటరు తమ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని, ఈ క్రమంలో రాజకీయ పార్టీలు తమ పార్టీల నుంచి బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను అందించాలని, వారి సహకారంతో సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి నూతన ఏసీపీ కిరణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**బెల్లంపల్లి, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నూతన ఏసీపీ కిరణ్ కుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. అంతకు ముందు ఆయన బెల్లంపల్లి లోని శ్రీ కోదండ రామాలయం వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పురోహితుడు ప్రత్యేక అర్చన చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. బెల్లంపల్లిలో ఏసీపీగా పనిచేసిన రవి కుమార్ డీజీపీకి రిపోర్ట్ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాదులో డిఎస్పి కంట్రోల్ రూమ్‌లో పని చేస్తున్న కిరణ్ కుమార్ బెల్లంపల్లికి బదిలీ అయ్యారు.

## చూస్తుండగానే బైక్ దహనం

**వాంకిడి, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలంలో సోమవారం ఓ బైక్ ప్రమాదవశాత్తు అగ్నిప్ర మాదం గురైంది. పిప్పర్ గొంది గ్రామానికి చెందిన జాదవ్ బండు తన బైక్ పై వెళ్తున్న క్రమంలో వాంకిడి ఎస్బీఐ బ్యాంకు సమీపం రన్నింగ్ బైక్ కు ఆకస్మాత్తుగా మంటలు అంటుకున్నా యి. వాహనదారుడు బండు అప్రమత్తతతో పెనుప్రమాదం తప్పింది.

## గ్యాస్ ధరలు పెంపుపై నిరసన

**నిర్మల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
పశ్చిమ ఆసియా దేశాల్లో యుద్ధం సాకుగా చూపి కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై సిలిండర్ భారం మోపిందని ఏఐటిసి నాయకులు పేర్కొన్నారు. దేశంలో సిలిండర్ ధరలను పెంచడానికి నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. భారత ప్రభుత్వం సిలిండర్ల కొడతలేదని ప్రకటిస్తున్న గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ దొరకడం లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ ఎస్ ఎన్ రెడ్డి అనంత్ హారిక ఇతరులు ఉన్నారు.




### ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై

## విద్యార్థులకు అవగాహన కల్పన

**ముథోల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణంలోని జిపిఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాస్త్రవేత్త బి. తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజల్లో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన విద్యార్థులకు వివరించారు. సి.పి.సి.బి (బూజదీ) రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బయో–డిగ్రేడబుల్ (జీవ విచ్ఛిన్నం చెందే) సంచుల వివరాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## జన గణన విధానంపై అవగాహన పెంచుకోవాలి

**ఆసిఫాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జరిగే ఇళ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బం దీగా నిర్వహించేలా జనాభా గణన విధానంలోని ప్రతీ అంశంపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కె హరిత సూచించారు. సమీకృత కలెక్టరేట్ భవన సము దాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారు లు, ఆర్డీవో, మండలాధికారులు, అదనపు అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణను అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల గణనలో భాగంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జనాభా గణన ఫార్మట్‌లో ఉన్న ప్రతీ అంశంపై అవగాహన పెంచుకొని ఏన్యుమ రేటర్లు, సూపర్‌వైజర్లు లేవనెత్తిన అంశాలపై వారికి నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

## గిరిజన మహిళ దారుణ హత్య

**బెజ్జూర్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండల పరిధిలో గర్భిణీ గిరిజన మహిళను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, కొండపల్లి గ్రామానికి చెందిన ఆత్రం సమ్మక్క (25) అనే గిరిజన మహిళను జైహిందుర్పూర్ కు చెందిన కెల్కరి జలపతి అనే వ్యక్తి అటవీ ప్రాంతంలో హత్య చేసినట్లు తెలుస్తోంది. సమ్మక్క ఏడో నెల గర్భిణీగా ఉండగా, జలపతి తనను వివాహం చేసుకోవాలని ఆమె కోరిన నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ఇద్దరి మధ్య గత నాలుగేళ్లుగా సన్నిహిత సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే వివాహం అయిన జలపతిని తనను పెళ్లి చేసుకో వాలని సమ్మక్క కోరుతూ ఉండడంతో, శనివారం ఆమెను జైహిందుర్పూర్ ప్రాంతానికి పిలిచి కొండపల్లి–సులుగుపల్లి గ్రామాల మధ్య అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన అనంతరం జలపతి తన సోదరుడికి ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలిపినట్లు సమాచారం. దాంతో అతని సోదరుడు పోలీసులకు సమాచారం ఇవ్వగా అటవీ ప్రాంతంలో సమ్మక్క మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడు జలపతి పై భారతీయ న్యాయ సంహిత (దీచీూ) ప్రకారం హత్య కేసు తో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు కాగజ్నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు.

## సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



**ఆసిఫాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవ ద్దని, జిల్లాలో ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఆన్‌లైన్ బుక్ చేసుకున్న వినియోగదారులకు సమయానికి సిలిండ ర్ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అక్రమ నిల్వలు జరగకుండా మధ్యవర్తులు అధిక ధరలకు విక్రయించకుండా ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించా రు. అన్నారు. సిలిండర్ బుక్ చేసుకున్న విని యోగదారులకు డెలివరీ బాయ్ అధిక ధరల కు విక్రయిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కూడా కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి...**
ప్రజాఫిర్యాదు విభాగంలో వచ్చే ఫిర్యాదులు పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ నితికా పంత్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదదారు ల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి పరిష్కారానికి సంబంధిత డీఎస్పీ, ఏఎస్పీ, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలన్ని వినియో గించుకోవాలని సూచించారు. సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించకోనేలా పోలీసులు ప్రజ లకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

# గంజాయి రహిత జిల్లాగా అదిలాబాద్





**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు పోలీస్ శాఖతో పాటు విద్యాశాఖ, రెవెన్యూ, ఆరోగ్య శాఖలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాలు,

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు**
**మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం.**
**సమష్టి కృషితోనే నిర్మూలన సాధ్యం!**
**యువతను పట్టిపీడిస్తున్న మత్తు...**
**విద్యాసంస్థల్లో అవగాహనే ఆయుధం!**
**గంజాయి సాగు చేస్తే సర్కారు పథకాలు కట్**

పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతుందని, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై చైతన్యం కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో పెయింటింగ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కాలు, ఇతర మాదక పదార్థాల విక్రయం జరగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని వివరించారు. గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అటువంటి రైతులకు ప్రభుత్వ పథకాలు అందకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జిల్లాను గంజాయి, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని వివరించారు. రైల్వే స్టేషన్లు, ప్రధాన రహదారుల ద్వారా గంజాయి రవాణా జరగకుండా పోలీస్ బృందాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మెడికల్ షాపుల్లో నిషేధిత డ్రగ్స్ విక్రయం, దుర్వినియోగం జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామ న్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసైన వ్యక్తులకు డి-అడిక్షన్ సెంటర్లు, కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తున్నామని, గంజాయి సేవిస్తున్న వారిని యూరిన్ టెస్ట్ కిట్స్ ద్వారా పరీక్షల గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఐటిడిఎ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, శ్రీనివాస్, డిపిఓ రమేష్, వైద్యోరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ హిమాశ్రీ, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ నాన్ గజిటెడ్ అధికారుల సంఘం డైరీని ఐటీడీఏ పిఓ యువరాజ్ మర్మట్ తో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న టిఎన్జీఓ యూనియన్ ప్రతినిధులు నవీన్, తిరుమల రెడ్డి పాల్గొన్నారు.

## పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**జన్నారం, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో తల సేమియా బాధితుల కోసం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోమెగా రక్తదాన శిబిరం నిర్వహించారు పీసిఆర్ ఫౌండేషన్ స్థాపించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని ఆయన అన్నారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సుమారు 50 మంది దాతల నుండి రక్తం సేకరించారని ఆయన అన్నారు కార్యక్రమంలో పీసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ కుమార్, కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, పొనకల్ సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి, పొనకల్ ఉపసర్పంచ్ అప్పల జలపతి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు ఫజాల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజన్న, రజాక్, బిజెపి నాయకులు గోలి చందు, సందవేణి పవన్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్



**ప్రతిరోజు జిల్లాలో 20 ప్రత్యేక బృందాలచే తనిఖీలు.**
**నేర రహిత సమాజ నిర్మాణానికి జిల్లా పోలీసుల కృషి**
**ఓపెన్ డ్రింకింగ్ చేస్తే ఇకనుండి**
**ఎఫ్ఐఆర్ కేసులు నమోదు**
**పబ్లిక్ న్యూసెన్స్ కేసు సైతం నమోదు.**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా రోడ్ల పక్కన, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించడం (ఓపెన్ డ్రింకింగ్) పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ చర్యల్లో భాగంగా ప్రతిరోజు జిల్లాలో 20 ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేసి ముఖ్య రహదారులు, బస్ స్టాండ్లు, పార్కులు, మార్కెట్ ప్రాంతాలు మరియు ఇతర పబ్లిక్ ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వ్యక్తులపై ఇకనుండి నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పబ్లిక్ న్యూసెన్స్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల రోడ్డు ప్రమాదాలు, గొడవలు మరియు ఇతర నేరాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించడం మానుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా ఓపెన్ డ్రింకింగ్ జరుగుతున్నట్లు గమనిస్తే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

# దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకం

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు.భారత జనాభా గణన - 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అధికారులు చేపట్టే జనగణన ఆధారంగానే ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా ప్రయోజనాల రూపకల్పనలో జనగణన ప్రక్రియ ఆధారం అని అన్నారు. దేశాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే జనాభా గణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులకు తావు ఉండకూడదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని వివరించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జనగణన ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించి, విజయవంతం చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు జనగణనకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సీపీఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం

**జన్నారం, మార్చి 16 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం లోతొర్రే గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య కు విడ్కోలు సన్మానం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. గత ఏడు సంవత్సరాల నుండి లోతోర్రే వీరాలా గ్రామ విద్యార్థులకు ఎంతో మంచి చదువు నేర్పించి మారుమూల గిరిజన గ్రామ విద్యార్థులని జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లిన లక్ష్మయ్య గారికి సోమవారం విద్యార్థులు దుఃఖంతో విడ్కోలు సన్మానం చేశారు గ్రామ సర్పంచ్ శంకర్ ఉప సర్పంచ్ మండాడి ననేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉపాధ్యాయులు స్పందన, కుమారస్వామి, అంగన్వాడి టీచర్ కవిత పాల్గొన్నారు



# కీర్తి ఆశలన్నీ 'రఫ్తార్' పైనే



## టార్గెట్ మిస్సవ్వని ప్రేమ



సూర్య , మమితా బైజు  జంటగా హిట్ డైరెక్టర్ వెంకీ అట్లూరీ  దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం విశ్వనాథ్ అండ్ సన్స్ శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మితమవుతుంది. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూలైలో ప్రేక్షకుల ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో ఇటీవలే ఈ చిత్రం నుంచి సూర్య ఫస్ట్ లుక్ రివీల్ చేసిన మేకర్స్ తాజాగా మూవీ టీజర్ రిలీజ్ చేసి సినిమా కాన్సెప్ట్ ప్రేక్షకులకు పరిచయం చేశారు.ఇక టీజర్ విషయానికి వస్తే.. హీరో సంజయ్ విశ్వనాథ్ మంచి షూటర్ అయితే యువకుడిగా అనేక పతకాలు గెలిచిన ఆయన వయసు మీద పడ్డాక కంటి చూపు సమస్య వలన ఇబ్బందులు ఏదుర్కొంటుంటాడు. అదే సమయంలో ఆయన లైఫ్‌లోకి వయసులో సగం తేడా ఉన్న యువతి వస్తుంది. విశ్వనాథ్ ఎంత దూరం పెడుతున్నా, కుదరదని చెబుతున్నా లవ్ అంటూ పదే పదే వెంట పడుతుంది. ఈ నేపథ్యంలో వీరి కథ ఏ తీరాలకు చేరిందనే కథకథనాలతో సినిమా రూపొందించినట్లు అర్థమవుతోంది. అయితే.. వెంకీ అట్లూరీ, సూర్య ఈ మారు ఓ కొత్త కాన్సెప్ట్‌తో డేర్ చేస్తూ ప్రజల ఎదుటకు వస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కాగా గతంలోనే వచ్చిన విక్టరీ వెంకటేశ్ గురు సినిమా ఓ మోస్తరుగా ఇదే తరహా కథనంతో నడిచేదే కావడం గమనార్హం. కాకపోతే బలమైన కుటుంబ సంబంధాలు, భావేద్వేగాల నేపథ్యంలోనే సినిమాను రూపొందించినట్లు అర్థమవుతోంది. విజువల్స్, జీవీ ప్రకాశ్  సంగీతం కూడా హైలెట్‌గా ఉన్నాయి.



## హొంబలే - ప్రభాస్ క్రేజీ డీల్

రెబల్‌స్టార్ ప్రభాస్ మూవీస్ విషయంలో ఈ మధ్య కాస్త ఎక్కువ జాగ్రత్త పడుతున్నాడు. ముఖ్యంగా రాజా సాబ్ తర్వాత అతను ఎంచుకున్న కథల్లో కాస్త క్వాలిటీ ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు. ఆ క్రమంలో ఫౌజీ, స్పిరిట్ మూవీస్ కనిపిస్తున్నాయి. ఈ రెండు సినిమాలతో మరోసారి ప్యాన్ ఇండియన్ ఆడియన్స్ ను పూర్తి స్థాయిలో శాటిస్ఫై చేస్తాడు అనే నమ్మకంతో ఉన్నాడు. కల్కి 2 పై మాత్రం ఈ సారి కూడా మిక్స్ డ్ రివ్యూస్ వచ్చేలా ఉన్నాయి. అందుకు కారణం కమల్ హాసన్ తో పాటు అమితాబ్ బచ్చన్. ఈ సారి కూడా ఆ ఇద్దరు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు అనే టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. అలాగే స్పిరిట్ తో పాటు ఫౌజీ కూడా చిత్రీకరణలో ఉన్నాయి. ఈ టైమ్ లో హొంబలే ఫిల్మ్స్ తో ప్రభాస్ అగ్రిమెంట్ అనే టాక్ గతంలోనే వినిపించింది. అది కూడా ఒకేసారి మూడు సినిమాలు చేయబోతున్నాడు అనేదే ఆ అగ్రిమెంట్ . అందుకు తగ్గట్టుగా ముగ్గురు డైరెక్టర్స్ ను ఫైనల్ చేశారు. ఈ ముగ్గురు దర్శకులతో హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై మూడు సినిమాలు చేస్తాడు.హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ లో వచ్చే ఫస్ట్ మూవీ సలార్ 2. ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో రూపొందే సినిమా ఇది. ఓ రకంగా ఆ బ్యానర్ కోసమే ప్రభాస్ కాస్త ఎక్కువ గ్యాప్ తీసుకున్నాడు అనే టాక్ కూడా ఉంది. ఇప్పడైతే అంతా సెట్ అవుతుంది. ఇటు ప్రభాస్ మూడు సినిమాలు కంప్లీట్ చేయడం.. అటు ప్రశాంత్ నీల్ కూడా సెట్ అవుతాడు. అతను ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ తో పాటు కథ కూడా కంప్లీట్ గా రెడీ చేసే పనిలో ఉండబోతున్నాడు. హొంబలే బ్యానర్ లో రెండో సినిమాగా మళయాల దర్శకుడు దింజిత్ అయ్యతన్ తో ఉండబోతోంది. ప్రభాస్ ను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఈ డైరెక్టర్ కొట్టేశాడు. ఇంతకు ముందు కిష్కిందకాండమ్ అనే మూవీతో బాగా ఆకట్టుకున్నాడీ దర్శకుడు. విమర్శకుల సైతం ఆకట్టుకుందీ మూవీ. ఈ మూవీతో ప్రభాస్ ను తనలోని కొత్త యాంగిల్ లో ప్రజెంట్ చేయబోతున్నాడట. హొంబలే బ్యానర్ లో మూడో సినిమా రాజ్ కుమార్ పెరియసామితో ఉండబోతోంది. రాజ్ కుమార్ ఇంతకు ముందు అమరన్ తో అద్భుత విజయాన్నిఅందుకున్నాడు. ఇది అతని రెండో సినిమానే. అలాంటి మూవీతో భారీ విజయం అందుకున్నాడు. మరి అతను ప్రభాస్ తో మూవీకి సిద్ధం అవుతున్నాడా.. లేక ఈలోగా ఒకట్రెండు సినిమాలు చేస్తాడా అనేది మాత్రం తెలియాల్సి ఉంది. మొత్తంగా హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ లో ప్రభాస్ గతంలోనే మూడు సినిమాలకు అగ్రిమెంట్ చేసుకున్నాడు. ఆ మూడు సినిమాలేంటీ, దర్శకులెవరు అనేది ఈ న్యూస్ తో క్లారిటీ వచ్చేసింది. మరి ఫ్యూచర్ లో ఈ లిస్ట్ లో ఏదైనా మార్పులు ఉంటాయా లేదా అనేది తెలియదు కానీ.. ఫౌజీ, స్పిరిట్, కల్కి 2 తర్వాత ఈ ముగ్గురు దర్శకులతో సినిమాలకు సిద్ధం అవుతాడు ప్రభాస్ .

టాలీవుడ్ మహానటి కీర్తి సురేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. వరుస పరాజయాలు పలకరిస్తున్న వేళ, ఈ మలయాళ ముద్దుగుమ్మ బాలీవుడ్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. రాజ్‌కుమార్ రావు హీరోగా నటిస్తున్న 'రఫ్తార్' మూవీతో హిందీలో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. జూలై 24న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మరి ఈ సినిమాతోనైనా కీర్తి మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కుతుందా? బాలీవుడ్‌లో గట్టి పునాది వేసుకుంటుందా? అన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చగా మారింది. ఆ వివరాలు చూద్దాం..దక్షిణాదిలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలిగిన కీర్తి సురేష్‌కు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. గత ఏడాది వచ్చిన 'ఉప్పు కప్పురంబు', 'రివాల్వర్ రీటా' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద చేదు అనుభవాన్నే మిగిల్చాయి. దీంతో కీర్తి తన ఫోకస్‌ను బాలీవుడ్ వైపు మళ్లించింది. ఇప్పటికే 'బేబీ జాన్' సినిమాతో హిందీ ఎంట్రీ ఇచ్చినప్పటికీ, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు రాజ్‌కుమార్ రావు సరసన చేస్తున్న 'రఫ్తార్' ఆమెకు రెండో బాలీవుడ్ ప్రాజెక్ట్.ఇక ఈ సినిమా ఫలితం ఆమె హిందీ కెరీర్‌ను డిసైడ్ చేయనుంది.తాజా సమాచారం ప్రకారం 'రఫ్తార్' సినిమాను జూలై 24న థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో రాజ్‌కుమార్ రావు లాంటి టాలెంటెడ్ నటుడు ఉండటం కీర్తికి ఒక ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అయితే, రాజ్‌కుమార్ రావు విమర్శకుల ప్రశంసలు అందుకునే చిత్రాలు చేస్తారు కానీ, కమర్షియల్ మాస్ హీరో కాదనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో ఉంది. అందుకే ఈ సినిమా ప్రమోషన్స్ గట్టిగా ఉంటే తప్ప బాలీవుడ్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడం కష్టమనే టాక్ వినిపిస్తోంది.మరోవైపు సోషల్ మీడియాలో కీర్తి సురేష్ కెరీర్ గురించి రకరకాల చర్చలు నడుస్తున్నాయి. సౌత్‌లో అవకాశాలు తగ్గడం వల్లే ఆమె బాలీవుడ్‌కు వెళ్లిందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. పైగా 'రఫ్తార్' సినిమా విడుదల దగ్గరపడుతున్నా ఇప్పటివరకు పెద్దగా బజ్ లేకపోవడం గమనార్హం. ఇక ప్రస్తుతం కీర్తి సురేష్ గణేష్ రాజ్ దర్శకత్వంలో 'కన్నివేడి' మరియు మిస్కిన్‌తో ఒక సినిమా చేస్తోంది. కానీ ఆమె ఎంచుకుంటున్న కథలు అంత ప్రామిసింగ్‌గా లేవని, ఇకనైనా కీర్తి సెలెక్టివ్‌గా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ప్రస్తుతానికి కీర్తి సురేష్ కెరీర్ ఒడిదుడుకుల్లో ఉన్న మాట వాస్తవం. ఒకప్పుడు గ్లామర్ మరియు పర్ఫార్మెన్స్‌తో అలరించిన ఈ భామకు ఇప్పుడు ఒక సాలిడ్ హిట్ అవసరం. జూలైలో రాబోతున్న 'రఫ్తార్' ఒకవేళ సర్ప్రైజ్ హిట్ అయితే మాత్రం కీర్తి మళ్ళీ ఫామ్ లోకి రావడం ఖాయం. ఏదేమైనా తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న కీర్తి సురేష్, ఈ బాలీవుడ్ చిత్రంతోనైనా గ్రాండ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని కోరుకుందాం.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు








**మంచిర్యాల, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ యూనియన్ ప్రతినిధులు దేవేందర్, రజిత తమ దరఖాస్తులో ఎం సి సి ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ లకు గత 10 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రస్తుత నిత్యవసరాల దృష్ట్యా పరిశీలించి అందించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని 17వ వార్డు షంషేర్ నగర్ స్కూల్ చెందిన లక్ష్మణరావు తమ ప్రాంతంలోని ప్రభుత్వ వాటర్ ట్యాంక్ ను మున్సిపల్ అధికారుల సమన్వయం లేకుండా కూల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జి సమర్పించారు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన కోట లక్ష్మి తన భర్త వికలాంగుడని, తన కుమారుడు 7వ తరగతి చదువుతూ గురుకుల పరీక్ష రాసాడని, సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని కొత్తూరు గ్రామ రైతులు తాము గత సీజన్ లో పండించిన సన్న రకం వడ్లు కొనుగోలు కేంద్రాలలో విక్రయించామని, ఇందుకు గాను బోనస్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహద్ హుస్సేన్ గ్రామ శివారులో తనకు గల భూమి నుండి కొంత భాగాన్ని ఇతరుల పేరిట అక్రమంగా పట్టా చేశారని, ఈ పట్టాను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు ఎన్నికలను నూతన సభ్యుల పేర్లు నమోదు చేసే వరకు నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ తమ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న భూమిని వారు మరణించినందున వారసులమైన తమ పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

**నిర్మల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా సంక్షేమ అధికారిగా గాజుల వినూత్న ఇటీవల నియామకమయ్యారు. ఈ సందర్భంగా స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం తరుపున సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు తెలుపుకున్నారు. ఈ నేపథ్యంలో మేడం సహానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని హామీయిచ్చారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ రవి కాంత్, జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, సత్యనారాయణ, రాజన్న, ఇసాక్ అహ్మద్ ఉన్నారు.

## చిరుత కేసులో ముగ్గురి అరెస్ట్

**లక్షెట్టిపేట, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
చిరుత పులి ని వేటాడి చంపిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తాళ్ళపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుష్మరావు సోమవారం తెలిపారు.కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ బఫర్ ఏరియా లో చిరుత పులిని అక్రమంగా వేటాడి చంపిన దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామ పంచాయతీ పరిధి ఊట్ల గ్రామానికి చెందిన ముడితె వెంకటేష్, ముడితె శ్రీనివాస్, పాతమామిడిపల్లి చెందిన శ్రీకాంత్ పక్కా సమాచారంతో అదుపులో తీసుకొని విచారించగా క్లచ్ వైర్తో ఉచ్చు పెట్టగా అందులో చిరుతపులి చిక్కుకుని ఊపిరాడక మృతి చెందినట్లు నిందితులు అంగీకరించరని అన్నారు.త

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**జన్నారం, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో గల రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన మరియు భద్రత కల్పించేందుకు విద్యార్థులకు అగ్ని మాపక శాఖ వారోత్సవాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరంగా తెలియజేశారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా సరైన విధంగా ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే బయటకు ఎలా వెళ్లాలి, ఫైర్ ఎక్స్టింగ్విషర్ ను ఎలా ఉపయోగించాలి, అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై మరింత బాధ్యతను పెంపొందించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండి అగ్ని ప్రమాదాలపై అవగాహన, నివారణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మంచి అవగాహన కల్పించింది. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించి భద్రతపై ముఖ్యమైన విషయాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు ఫైర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్య విన్నారు.. పరిష్కారానికి హామీ ఇచ్చారు..!



**నిర్మల్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల పోలీసుల ప్రజావాణి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి సమస్యలను విని వాటి పరిష్కారానికి సత్కారం చర్యలు తీసుకుంటున్నట్టు భరోసా కల్పిం చారు. పోలీస్ పోలీస్ ప్రజలను వచ్చిన అర్జీల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల బాధితులకు భరోసా ఏర్పడిందని గుర్తు చేశారు.



## లోకేశ్వరంలో హిందూ సమ్మేళన కమిటీ సమావేశం

**లోకేశ్వరం, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని భైంసా ఆర్ఎస్ఎస్ రిటైర్డ్ టీచర్ ఉద్యోగులు సరికొండ దామోదర్ లింగన్న నాగేష్ టీచర్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో హిందూ సమ్మేళన కమిటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మరియు బిజెపి నాయకులు మాట్లాడుతూ.. వచ్చే నెలలో 9వ తారీకు న లోకేశ్వరంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నల్ల రమేష్, హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు సంటెన్న, ఉపాధ్యక్షులు శ్రీధర్, రాజు, సరస్వతి,భరత్ గౌడ్, నారాయణ, గంగ ప్రసాద్, సాయి పాల్గొన్నారు.

## అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**మంచిర్యాల, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
అధికారులు తమ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కార్మికులు, గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఉపాధి కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించి ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని సూచించారు.

## బాధితుల సమస్యలు పరిష్కరించి పోలీసులపై నమ్మకం పెరిగేలా కృషి చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, మార్చి 16 (ప్రభాత సమాచారం)**
సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారిని సంప్రదించడం జరిగింది. యధావిధిగా ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన 32 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీ గారికి నేరుగా సంప్రదించాలంటే, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలంటే 8712659973 కి వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేయవచ్చున్నారు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.